PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

బుధవారం 13-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 251 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## బండి భగీరథ్‌పై కేసు.. వెంటనే విచారణ చేపట్టాలి:

# సీఎం రేవంత్ ఆదేశం



కేంద్రమంత్రి బండి సంజయ్ తనయుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో వెంటనే విచారణ చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈనెల 8నే ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆయన ప్రశ్నించారు. అప్పటికి మోదీ పర్యటన ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉన్నారని డీజీపీ తెలిపారు. కేసు వివరాలను ఈ సందర్భంగా సీఎంకు ఆయన వివరించారు. సమగ్ర విచారణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని రేవంత్ ఆదేశించారు. సీఎం ఆదేశాలతో డీజీపీ సీవీ ఆనంద్ చర్యలకు ఉపక్రమించారు. బండి భగీరథ్ కేసు దర్యాప్తు పర్యవేక్షణ బాధ్యతలను కూకట్‌పల్లి డీసీపీ రుతురాజ్‌కు అప్పగించారు.

## ఖజానా ఖాళీ ఆరోపణల వేళ..

# స్టాలిన్ ఇంటికి సీఎం విజయ్



### చీలిక దిశగా అన్నాడీఎంకే?
### సర్టిఫికేట్ మర్చిపోయి.. ప్రమాణస్వీకారం మిస్ అయిన మంత్రి కీర్తన..

టీవీకే విజయ్ నేతృత్వంలో ఆదివారం తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. మే 13న ఈ ప్రభుత్వం అసెంబ్లీలో బలపరీక్ష ఎదుర్కోనుంది. మరోవైపు నేడు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది.

## ‘హంటా వైరస్’
## నౌకలోని భారతీయులు నెదర్లాండ్స్‌కు..




పశ్చిమాఫ్రికాలోని టెనెరీఫ్ ద్వీపంవద్ద నిలిచిన ఈ నౌక నుంచి ప్రయాణికులను ముందు చిన్న పడవల్లో తరలిస్తున్నారు.


### ‘మునీర్ ప్రకటనలన్నీ డొల్లే’’..
## ఇలా బహిర్గతం



ఆపరేషన్ సిందూర్ వేళ అమెరికా సాయం కోసం పాకిస్థాన్ లాబీయింగ్ యత్నాలు బహిర్గతమయ్యాయి. ఈ విషయం యూఎస్ ఫారిన్ ఏజెంట్స్ రిజిస్ట్రేషన్ యాక్ట్ కింద దాఖలైన ఫైలింగ్స్‌లో వెల్లడైంది. రక్షణ, ఆర్థికశాఖ అధికారులు, జర్నలిస్టులతో పాక్ లాబీ సంస్థలు 60 సార్లకు పైగా భేటీ అయినట్లు పేర్కొంది. కాల్పుల విరమణ కోసం అమెరికా ద్వారా భారత్ ప్రయత్నాలు చేసిందని, ప్రాంతీయ శాంతి కోసం పాక్ ఆ అభ్యర్థనలను అంగీకరించిందని ఆదివారం రావల్పిండిలోని ఆర్మీ జనరల్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆసిమ్ మునీర్ ప్రకటనలు చేశారు.




# పోలవరం ప్రాజెక్టు పూర్తికి సహకారం అందించాలి:
# కేంద్రమంత్రిని కోరిన సీఎం చంద్రబాబు



– “సాగునీటి అవసరాల దృష్ట్యా మొదట నిర్ణయించిన దానికంటే కుడి, ఎడమ కాలువల సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంచాం.తొలిదశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలను పూర్తి చేయాలని, ఇప్పటికే తాను స్వయంగా 5 సార్లు ప్రాజెక్టును తొలిదశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలను పూర్తి చేయాలని, ఇప్పటికే తాను స్వయంగా 5 సార్లు ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షించినట్లు సీఎం వివరించారు.

## రామాయపట్నం పోర్టుకు రైలు మార్గాన్ని కలపండి: కేంద్రమంత్రికి ఎంపీ లావు విజ్ఞప్తి

పిడుగురాళ్ల జంక్షన్‌ను రామాయపట్నం పోర్టుకు లింక్ చేస్తూ.. కొత్త రైల్వే లైన్ తీసుకురావాలని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు



## ఆయుష్ వైద్య సేవలు.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం!

## బండి భగీరథ్ కేసుతో భాజపాకు సంబంధం లేదు



కేంద్రమంత్రి బండి సంజయ్ తనయుడు భగీరథ్‌పై నమోదైన కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. అది బండి సంజయ్ కుటుంబంలో జరిగిన అంశమని.. భాజపాలో కాదన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడారు. బండి భగీరథ్ కేసుతో భాజపాకు సంబంధం లేదని చెప్పారు. ఈ కేసులో సంజయ్ కుటుంబీకుల ప్రమేయం ఉంటే విచారణ జరిపించాలన్నారు.

## దేశానికే మోడల్‌గా అమరావతి ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్



# మహిళా కమిషన్
## ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమితులయ్యారు. కమిషన్ ఛైర్‌పర్సన్, ఆరుగురు సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో సభ్యులుగా శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత ఉన్నారు. వీరితో పాటు శశికళ యాదవరెడ్డి, సదాలక్ష్మి, రాధాబాయి, ఉజ్మా షకీరా సభ్యులుగా ఉన్నారు. ఈ కమిషన్ ఐదేళ్ల పాటు కొనసాగనుంది.



# విద్యా వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

(నమస్తే ఇందూర్) కామారెడ్డి మే 11: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల తొలి రోజు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం పాల్వంచ మండలం భవానిపేట్ తాండా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న సమ్మర్ క్యాంప్ ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కేజీబీవీ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ, నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు



కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థినులు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను జిల్లా కలెక్టర్ తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, పాల్వంచ తహసీల్దార్ జనార్ధన్, డీఎల్పీవో శ్రీనివాస్, ఎంఈఓ, ప్రిన్సిపల్ మహిషా, డీఈఓ సుకన్య, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి..

**-వరి కొనుగోలు కేంద్రాల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్**

(నమస్తే ఇందూర్) కామారెడ్డి మే 11 : తేమ, తాలు, పొల్లు పేరుతో బస్తాకు నాలుగు కిలోల చొప్పున తరుగు కొట్టి రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్



కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై 9 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికీ అనేక గ్రామాల్లో వరి కొనుగోలు ప్రారంభం కాలేదని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి గన్ని బ్యాగులు, లారీలు కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే తేమ, తాలు, పొల్లు పేరుతో రైస్ మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. తరుగు పేరుతో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, రైతులు ధాన్యం అమ్మిన 24 గంటల్లోపే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు.

# ఫార్మర్ రిజిస్ట్రీలో 67.65 శాతం నమోదు పూర్తి..

**- జూన్ 2 నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

(నమస్తే ఇందూర్) కామారెడ్డి మే 11: జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. రైతుల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.జిల్లాలో మొత్తం 3,12,939 పీపీబీలు ( పి.పి.బి.ఎస్.) ఉండగా, ఇప్పటివరకు 2,11,691 మంది రైతుల నమోదులు పూర్తయ్యాయని తెలిపారు. దీంతో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం 67.65 శాతం పూర్తి అయినట్లు పేర్కొన్నారు. మిగిలిన రైతుల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి అర్హత కలిగిన రైతు వివరాలు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నమోదు ప్రక్రియ నిర్వహించాలని, అవసరమైన సహాయం అందించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై కూడా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేసి జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉంచాలని తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా పనులు నిరంతరం కొనసాగించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, ఇతర




సదుపాయాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి ఇంటి పనుల పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలించి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, జూన్ 2 నాటికి అన్ని ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# ధాన్యం కొనుగోళ్ల వేగవంతంపై ప్రత్యేక దృష్టి

**- అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలతో సమస్యల పరిష్కారం**



మేకార్తి దినపత్రిక,మే 12: రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, ప్యాక్స్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించడానికి, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు, జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఇతర సిబ్బంది తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచనలు చేస్తూ, కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రైతుల నుండి తూకం వేసి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు వాహనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి షర్ఫుద్దీన్, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి, నూకలమర్రి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజం మంగళవారం తనిఖీ చేశారు. అలాగే మిగతా మండలాల ప్రత్యేక అధికారులు, మండలాల తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారు.

# అన్నపూర్ణ అమ్మ ఫౌండేషన్ కు నిత్యవసర సరుకులు వితరణ అందజేసిన

**- వడ్డెర సంఘం మండల అధ్యక్షులు ఒల్లెపు చందు**



మేకార్తి దినపత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ కు 7000 వేల రూపాయల విలవచేసి దినసరి వస్తువులను నూనెలు, పప్పులు దినుసులు, అన్నపూర్ణ ఫౌండేషన్ కు బహుకరించి 3000 వేల రూపాయలు నగదు అందించిన వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు ఓల్లెపు చందు . అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ గూడెం కు ఇకనుంచి ఎప్పుడైనా సహాయం చేస్తానని తెలిపారు.వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్లఅంజిరెడ్డి,ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య,మెంగని మనోహర్,శాడా శ్రీనివాస్, పర్శరాములు గౌడ్,ఒలేపు రవి తదితరులు పాల్గొన్నారు అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యుల కుర్ర సావిత్రి, తరపు న వారికి అభినందనలు తెలిపారు.

# వేసవిలో దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి**

**- గన్నేరువరం ఎస్సై జి. నరేందర్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక (మే 12) గన్నేరువరం మండల ప్రతినిధి



గన్నేరువరం మండల ప్రజలు వేసవిలో దొంగల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని గన్నేరువరం ఎస్సై జి నరేందర్ రెడ్డి ప్రజలకు సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ శుభకార్యాల కోసం ఊర్లకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు రాత్రి వేళల్లో ఆరుబయట నిద్రించేటప్పుడు బంగారు ఆభరణాలు ధరించవద్దని హెచ్చరించారు. భద్రత కోసం ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలుపాలని ఆయన కోరారు.

# ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన బండి భగీరత్?

మేకార్తి దినపత్రిక, మే 12 హైదరాబాద్




కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్, ఫోక్సో కేసులో కీలక పరిణా మం చోటుచేసుకుంది, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో నమో దైన ఫోక్సో కేసులో మధ్యంతర బెయిల్ కోసం బండి భగీరథ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై హైకోర్టు మే 14న విచారణ చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.. ఇక ఈ కేసు విచారణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బండి భగీరథ్ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చెయ్యాలని డీజీపీ సీవీ ఆనంద్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసు సున్నితమైనది కావడంతో మహిళా ఐపీఎస్ అధికారిణి కూకట్ పల్లి డీసీపీ రితిరాజ్, పర్యవేక్షణ లో దర్యాప్తు కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. ఇప్పటికే బాధితురాలి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయడం జరిగింది. సిట్ ఏర్పాటు నేపథ్యంలో మరోసారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసే అవకాశం ఉంది. మరోవైపు బండి భగీ రథ్ కోసం పోలీసుల గాలింపు కొనసాగు తోంది. ఈ కేసుకు సంబంధించి అన్ని ఆధారాలను సేకరిస్తు న్నామని, నేరం రుజువైతే నిందితుడిని కచ్చితంగా అరెస్ట్ చేస్తామని డీసీపీ రితిరాజ్ స్పష్టం చేశారు.

# ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

- అవసరమైతే అన్ని ప్రైవేట్ గోదాములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి
- హమాలీల కొరత రాకుండా చూడాలి
- సీఎం రేవంత్ రెడ్డి
- మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్





మేకార్తి దినపత్రిక మే-12 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ధాన్యం, మొక్కజొన్న పంట కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దానసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీలు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు, రవాణా శాఖ అధికారులు కొనుగోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించు కునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, అవసరమైన పోలీసు సహకారం తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు కోతలు జరుగుతున్నాయని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు.పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి రైస్ మిల్లుకు కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం సమర్థవంతమైన అధికారిని నియమించాలని, ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి వచ్చే ప్రతికూల వార్తలకు రిజాయిండర్లు క్రమం తప్పకుండా మీడియాకు పంపించాలని సూచించారు.ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు.పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం పెండింగ్‌లో ఉందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు రూ. 3,873 కోట్లను బ్యాంకుల ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి, ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ. 4,178 కోట్లను ఆమోదించిందని తెలిపారు.ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగగా, ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు కూడా అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు.అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచామని, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు.హమాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చెప్పారు. అవసరమైన రవాణా వాహనాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీసీఎస్ఓ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహా, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తక్షణమే బండి సంజయ్ కుమార్ ఎంపీ గా కేంద్రహోం శాఖ సహాయక మంత్రి పదవికి రాజీనామా చేయాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మెట రాజు



మేకార్తి దినపత్రిక, మే ముస్తాబాద్

రేవంత్ రెడ్డి ప్రభుత్వం బండి సాయి భగీరథను కాపాడేందుకు కేసు నీరుగారిచే విధంగా సిట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది..! పోలీస్ యంత్రాంగం రాజ్యాంగ పరిధిలో పనిచేస్తుందా..! లేదా బడా బాబుల పిల్లలను కాపాడేందుకు పనిచేస్తుందా..! రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత గౌరవ డిజిపి గారి పైన ఉంది..! చైల్డ్ కమిషన్ మాట్లాడటం లేదు..! మహిళా కమిషన్ కూడా మాట్లాడడం లేదు..! బిజెపి రాష్ట్ర నాయకత్వం బిజెపి పార్టీ మహిళ నాయకత్వం మాట్లాడకపోవడం చాలా సిగ్గుచేటు..! ఫోక్సో కేసు విషయంలో మీరు ఎన్ని రోజులు తప్పించుకున్నా చట్టం మిమ్మల్ని నీడలా వెంటాడుతది ఖబర్దార్ బండి సంజయ్ కుమార్ కన్నా కొడుకుని ఎలా పెంచాలో తెలియని నువ్వు కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి..! బండి సంజయ్ కుమార్ ఎంపీ పరిధిలో ఉన్న కరీంనగర్ ప్రజల రా సిగ్గుతోని తలదించుకోవాలి ఇటువంటి వాడు మనకు ఎంపీ అయినందుకు..! బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా న్యాయస్థానాలు పోలి శాఖ వారు పనిచేయాలని తెలియజేస్తున్నాము. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నట్లయితే వాడు ఎక్కడున్నా పట్టుకొచ్చి లోపల వేసేవాళ్ళు గది కేసీఆర్ పని చేసే తీరు.!

# గంభీరావుపేట మోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షులుగా ఎర్రం వేణుగోపాల్ గౌడ్

మేకార్తి దినపత్రిక మే 12 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షుడుగా ఎర్రం వేణుగోపాల్ గౌడ్ ను న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు లచ్చుల గారి శ్రీనివాస్ గౌడ్ నియమించారు. ఈరోజు నుండి గంభీరావుపేట మండల మోకు దెబ్బ గౌడ అధ్యక్షుడుగానియమితులయ్యారని సంఘం కట్టుబాట్లకు కట్టుబడి ఉండాలని జిల్లా అధ్యక్షుడు లచ్చులగారి శ్రీనివాస్ గౌడ్ మండలాధ్యక్షుడు ని కోరారు. మండల అధ్యక్షుడు ఎర్రం వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్నుమండలాధ్యక్షుడుగా నింపించినందుకు జిల్లా అధ్యక్షుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఫోక్సో కేసు నిందితుడు బండి భగీరథ ను కాపాడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వమే:బిఆర్ఎస్ నేతలు



రాజన్నసిరిసిల్ల జిల్లా, మే12,మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

కాంగ్రెస్ పార్టీ మహిళా మంత్రులు, బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ ఫోక్సో కేసు వ్యవహారంలో మౌనం ఎందుకు పాటిస్తున్నారో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని వేములవాడ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు. మహిళలే టార్గెట్ గా దాడులకు పాల్పడుతున్న బండి భగీరథ్ ను అరెస్టు చేసి,శిక్షించాలని డిమాండ్ చేశారు.వేములవాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు నివాసంలో.... పార్టీ కౌన్సిలర్లు, నాయకులతో కలసి, మీడియా సమావేశంలో మాట్లాడారు. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంపై తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల దోస్తానా బయటపడిందన్నారు. ఫోక్సో కేసు వ్యవహారంలో... కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర మంత్రి బండి సంజయ్, కుమారుడిని కాపాడుతుందని ఆరోపించారు. మహిళలే టార్గెట్ గా బండి భగీరథ ప్రవర్తనలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. పుట్టుకల గురించి మాట్లాడే బండి సంజయ్ తన కుమారుడిని మాత్రం వక్ర బుద్ధితో పెంచారన్నారు.కనీసం చేసిన తప్పుని, తప్పుగా ఒప్పుకోకుండా కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్నాడన్నారు.మంత్రి కొండా సురేఖ, సీతక్కలు. ఫోక్సో నిందితుడు బండి భగీరథ విషయంలో మౌనం ఎందుకు పాటిస్తున్నారో ప్రజలకు తెలుసని, మైనర్ ఆడబిడ్డకు అన్యాయం జరుగుతే స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు.బండి భగీరథ దేశం నుంచి పారిపోకుండా లుక్ ఔట్ నోటీసులు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు వెంగళ అనిత, మహిళా నాయకురాలు జంగిటి శ్రీనిధి, మామిండ్ల జమున, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, కొండ కనుకయ్య, నీలం శేఖర్, అంజద్ పాషా, లైసెట్టి మల్లేశం, గూడూరు మధు, ఉల్లెందుల హనుమంతు, నిమ్మశెట్టి రాజు, గోసుకుల నరసయ్య, సంజీవ్, మంత సందీప్, సత్తిరెడ్డి, రాపెల్లి రాంబాబు, మామిండ్ల కనకయ్య, పెద్ది రాజు, రఫిక్, అసద్, షాహిద్, పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జన సమితి నాలుగవ ప్లీనరికై హైదరాబాదు కు తరలిన సిరిసిల్ల జిల్లా జన సమితి నాయకులు కార్యకర్తలు.కళా కారులు. .

- జెండా ఊపి బస్సు ను ప్రారంభించిన రాష్ట్ర నాయకులు బొజ్జ కనకయ్య.

వేములవాడ, మే 12, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :



ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి. కళాకారుల ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు. . రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు . వారాల దేవయ్య. ఉద్యమకారుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాజర్ల బుగ్గయ్య. జిల్లా ఉపాధ్యక్షులు అందే నరేష్ మరియు ప్రధాన కార్యదర్శి కంకణాల అంజయ్య జన సమితి.మండల అధ్యక్షులు శివంగల సురేష్. రవి వర్మ. . చందుర్తి మండల అధ్యక్షులు దొంగరి లక్ష్మీరాజం జిల్లా కోశాధికారి బుర్రి శంకరయ్య బోయిన్పల్లి మండల అధ్యక్షులు మొగిలోజి లక్ష్మీరాజం కార్యదర్శి బిల్లా వెంకట్ నరసయ్య. జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఆడేపు ద్వితీయ చందు కీసరి రామచంద్రం కోనరావుపేట మండల ఉపాధ్యక్షులు జింక శ్రీనివాస్ సీనియర్ నాయకులు.మామిండ్ల సత్తయ్య సామన పెల్లి లచ్చయ్య. గంభీరావుపేట మండల అధ్యక్షులు వనం రాజయ్య ముస్తాబాద్ మండల అధ్యక్షులు సుద్దాల దేవయ్య ఎర్రం దేవయ్య. మొదలగువారు హైదరాబాద్కు బస్సులో తరలిన తదితరులు.

# నేటి నుంచి ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం!



మేకార్తి దినపత్రిక, మే 12 హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం లోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాల ల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. ఈ ఏడాది ఇంటర్ అడ్మిషన్లను యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వం ప్రకటించింది, దీంతో ఇంటర్ బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ సోమవారం సవరించిన అడ్మిషన్ షెడ్యూల్‌ను జారీ చేశారు. దీని ప్రకారం నేటి నుంచి విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవ చ్చు. గతంలో మే 8నే ప్రవేశాలు ప్రారంభం కావాల్సి ఉన్నా.. విద్యా వ్యవస్థలో మార్పులు చేయాలనే ప్రభుత్వ ఆలోచనతో ఈ ప్రక్రియ తాత్కాలి కంగా నిలిచిపోయింది. తాజాగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, సమీక్ష అనంతరం పాత పద్ధతిలోనే ప్రవేశాలు నిర్వహిం చాలని స్పష్టం చేయడంతో అడ్మిషన్ల ప్రక్రియ మొదలైంది.

ఇంటర్మీడియట్‌ను రద్దు చేసి సీబీఎస్‌ఈ తరహాలో 11, 12 తరగతులను పాఠశాల విద్యలో విలీనం చేయాలని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దీనివల్ల పదో తరగతి తర్వాత డ్రాపౌట్ల సంఖ్య తగ్గుతుందని భావించారు. అయితే ఈ హడావిడి విలీనం పై పలు ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రు ల నుంచి అభ్యంతరా లు వ్యక్తమయ్యాయి.విలీన ప్రక్రియలో అనేక సాంకేతిక సమస్యలు ఉన్నాయని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ విద్యా సంవత్సరానికి విలీన ప్రక్రియను వాయిదా వేశారు. ఈ అంశంపై శాసనసభలో చర్చిం చిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుం టామని ప్రభుత్వం ప్రకటించింది.

# యోగా శిక్షణ కార్యక్రమం.

మేకార్తి దినపత్రిక మే 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేర్యాలలో 2వ రోజు కార్యక్రమం లో భాగంగా యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు అవసరమైన పీజీ ప్రవేశ పరీక్షలకు ఉపయోగపడే అంశాలను ఆన్లైన్ తరగతి ద్వారా అందించడం జరిగింది. మానసిక ఆరోగ్య వికాసం పై విద్యార్థులకు చర్చా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. ప్రణీత అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఎర్రవెల్లి నివాసంలో, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ప్రారంభమైన కీలక సమావేశం.

మేకార్తి దినపత్రిక, మే 12 ప్రతినిధి



ఈ సమావేశంలో. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా,పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి మరియు శాసనసభా పక్షాల ఉప నాయకులు పాల్గొన్నారు. వారిలో..అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు, టి. హరీశ్ రావు, పి. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఎస్. మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,. పార్టీ ప్రధాన కార్యదర్శులు... తక్కల్లపల్లి రవీందర్రావు ఎమ్మెల్సీ, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే, డా. బండా ప్రకాష్ ముదిరాజ్ ఎమ్మెల్సీ, శ్రీ వి. గంగాధర్ గౌడ్ మాజీ ఎమ్మెల్సీ, జోగినపల్లి సంతోష్ కుమార్ మాజీ ఎంపీ, నారదాసు లక్ష్మణరావు మాజీ ఎమ్మెల్సీ, ఆర్. శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ రిటైర్డ్ ఐపీఎస్, టి. జీవన్ రెడ్డి మాజీ మంత్రి, సోమా భరత్ కుమార్ గుప్తా మాజీ చైర్మన్, సత్యవతి రాథోడ్ మాజీ ఎమ్మెల్సీ, రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీ,.లు పాల్గొన్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా.. కె ఆర్ సురేష్ రెడ్డి మాజీ ఎంపీ, మహమ్మద్ అలీ మాజీ మంత్రి, శ్రీ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ చైర్మన్...హాజరయ్యారు.ఈ సందర్భంగా...పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వం నమోదు ప్రక్రియ, పార్టీ ఇన్చార్జిల నియామకం.. సహా పార్టీ బలోపేతం,, తదితర ముఖ్య విషయాలపై కెసిఆర్ అధ్యక్షతన కీలక సమావేశంలో చర్చించనున్నారు.

# డికేడ్ ఆఫ్ సర్వీస్ అవార్డు 2026. రాష్ట్రస్థాయిలో అత్యున్నత పురస్కారం అవార్డు.అందుకున్న డాక్టర్ యెలగొండ అంజనేయులు

మేకార్తి దినపత్రిక మే 12 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అభినందనలు - టి పి ఏ దశాబ్ది ఉత్సవాల్లో డా. యెలగొండ ఆంజనేయులకు రాష్ట్ర స్థాయి లో అత్యున్నత పురస్కార "డికేడ్ ఆఫ్ సర్వీస్ అవార్డు 2026"లి తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ( టి పి ఏ ) దశాబ్ది ఉత్సవాలు హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్లో అట్టహాసంగానిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ మరియు సైకాలజిస్ట్‌గా సేవలందిస్తున్న డాక్టర్ యెలగొండ ఆంజనేయులు, ప్రెసిడెంట్ ఆఫ్ తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి "డికేడ్ ఆఫ్ సర్వీస్ అవార్డు 2026" ప్రదానం చేశారు. సైకాలజీ రంగంలో దాదాపు పదేళ్లపాటు విశేష సేవలు అందించినందుకు ఈ పురస్కారం అందజేశారు.టి పి ఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోత్కూరి రామచందర్ గారి ఆధ్వర్యంలో, మాజీ గవర్నర్ మరియు కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు త్రిపురాణ వెంకట రత్నం చేతుల మీదుగా అవార్డు అందించడం విశేషం.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్.ప్రొఫెసర్




.విజయలక్ష్మి,అధ్యాపకులు,సైకాలజిస్టు, మిత్రులు, మేధావులు అభినందనలు తెలిపారు. ఆయన సేవలు మానసిక ఆరోగ్యఅవగాహనకు, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి , నవ సమాజ నిర్మాణం కోసం దోహదమని పేర్కొన్నారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

## పెద్ద హనుమాన్ జయంతిసందర్బంగా సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులకు పులిహోర,,అరటిపండ్లు వాటర్ బాటిల్ పంపిణీ కార్యక్రమం

వేములవాడ, మే 12, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :



కొశీడగట్టు హనుమాన్ దేవాలయం ఆవరణలో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ భక్తులకు అల్పాహారం పులిహోర, ,అరటి పండ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు పిల్లి బాబురావు చేతుల మీదుగా హనుమాన్ స్వాములకు, భక్తులకు అరటి పండ్లు పులిహోర పంపిణీ చేయడం జరిగింది. హనుమాన్ జయంతి కి వచ్చే భక్తులకూ ఎటువంటి ఇబ్బంది కలగకూడదని ఉద్దేశం తో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని మీ అందరి సహాయ సహకారాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చేపడతామని సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎద్దండీ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబు రావు,సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఏద్దండీ రాజు,కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, మల్కాపురం ప్రశాంత్ గౌడ్,వేముల సతీష్, హరిప్రసాద్, వంగ కృష్ణ,గోంటి నవీన్,ఎద్దండి సరళ,పిల్లీ శోభ ,విద్య శ్రీ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ ఆదేశాలతో పెండింగ్ కుల సంఘ భవన నిర్మాణాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

- భవన నిర్మాణాల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు: పుల్కం రాజు
- ప్రభుత్వ భవనాలు ప్రజలకు, ఆయా వర్గాల అభివృద్ధికి చిహ్నాలు
- నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలి

వేములవాడ, మే 22, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలోని వివిధ వార్డులలో పెండింగ్‌లో ఉన్న కుల సంఘాల భవన నిర్మాణ పనులను వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా భవన నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ?మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ ఏఈ అనన్యలతో కలిసి పర్యటించిన చైర్మన్, నిర్మాణంలో ఉన్న భవనాల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. చాలా కాలంగా నిలిచిపోయిన భవన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ఆయా కుల సంఘాలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నిధుల కొరత లేకుండా చూస్తున్నామని, ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ అధికారులు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, కాంట్రాక్టర్లు నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భవనాలు ప్రజలకు, ఆయా వర్గాల అభివృద్ధికి చిహ్నాలని, అందుకే వీటి నిర్మాణంలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి, ఏ.ఈ అనన్య, కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక



మేకార్తి దినపత్రిక మే 12: రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

2026-27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ పథకంలో భాగంగా పాఠశాలల్లో ప్రవేశాల కోసం మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన డ్రా పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేశారు.

3వ, 5వ, 8వ తరగతులలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన పరిశీలించి, గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ కేటగిరీలో సీట్లకు తల్లిదండ్రుల సమక్షంలో డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా 3వ తరగతికి ముగ్గురు అబ్బాయిలు, ఒక అమ్మాయి, 5వ తరగతికి ఒక అబ్బాయి, ఒక అమ్మాయి, 8వ తరగతికి ఒక అబ్బాయిని ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు త్వరలో కౌన్సిలింగ్ నిర్వహించి, సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించిన అనంతరం ప్రవేశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# తూకంలో దోపిడీని అరికట్టాలి

- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ)
- రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్
- సుల్తానాబాద్ నుండి:రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా

మేకార్తి దినపత్రిక,12 మే. కరీంనగర్ జిల్లా ప్రతినిధి



పెద్దపల్లి జిల్లా: సుల్తానాబాద్ మండలం మొత్తం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువ తూకం వేయడం, తరుగు పేరిట మిల్లర్లు దోచు కోవడం వంటి చర్యలను తక్షణమే నియంత్రించాలనిరిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్. జిల్లా కలెక్టర్ ను కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీపీఎస్ విధానంతో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో జాప్యం ఏర్పడుతోందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని రైస్ మీల్ ఇండస్ట్రీ యజమానులు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ తరుగు పేరిట మిల్లర్లు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని సివిల్ సప్లై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటిక ప్పుడు రైస్ మిల్లులకు, స్టోరేజ్ కేంద్రాలకు తరలిం చాలని డిమాండ్ చేశారు అకాల వర్షాల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలనికోరారు.చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు.లేకుంటే రైతు పోరాటం చేస్తామని హెచ్చరించారు ఇట్లు కుతాడి శివరాజ్రాష్ట్ర అధ్యక్షులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) తెలంగాణ లేబర్ యూనియన్

# ప్రాణాలు తీస్తున్న ఎల్ఈడీ కాంతులు

## కరీంనగర్ బైపాస్ రోడ్డు ప్రాణాలు తీస్తున్న ఎల్ఈడీ కాంతులు

- నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు వినియోగం
- చర్యలకు సిద్ధమైన పోలీసులు
- అలాంటి వాహనాలను సీజ్ చేస్తాం : చందుర్తి సీఐ రవీందర్

మేకార్తి దినపత్రిక, మే 12 వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



కాకతీయ, వేములవాడ : రహదారులపై రాత్రి వేళల్లో ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది. వాహనాలకు అమర్చుతున్న మిరుమిట్లు గొలిపే ఎల్ఈడీ లైట్లు, హైబీమ్ ఫోకస్‌లు ఇతర వాహనదారుల పాలిట మృత్యుపాశాలుగా మారుతున్నాయి. యువత ఫ్యాషన్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు చేస్తున్న మార్పులు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయి. దీనిపై రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. బైక్‌లు, కార్లు, ట్రాక్టర్లు, ప్రైవేట్ బస్సులకు విచ్చలవిడిగా రంగురంగుల ఎల్ఈడీ లైట్లు అమర్చుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంది. రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలపై ఈ హై-ఫోకస్ లైట్లు పడటంతో, ఇతర డ్రైవర్ల దృష్టి కొద్ది క్షణాల పాటు మందగిస్తోంది. దీంతో ఎదురుగా ఏముందో తెలియక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలను బేఖాతరు చేస్తూ కొందరు వాహనదారులు చేస్తున్న ఈ అనవసర అలంకరణలు ఇతరుల ప్రాణాల మీదకు తెస్తున్నాయి.

# హిందూ ఏక్తాయాత్రకు భారీగా తరలి వెళ్లిన వేములవాడ బిజెపి నాయకులు.



వేములవాడ ఆర్ సి, మే 12, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

హిందూ ఏక్తాయాత్రకు భారీగా తరలి వెళ్లిన వేములవాడ బిజెపి నాయకులు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ కరీంనగర్లో 16 సంవత్సరాల క్రితం తను ఒక కార్పొరేటర్ గా ఉన్నప్పటినుండి హిందువులని ఏకం చేయాలని గొప్ప ఉద్దేశంతో బండి సంజయ్ గారు ప్రారంభించిన హిందూ వ్యక్తాయాత్ర కు వేములవాడ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగిందని అన్నారు హిందువులు అందరం కూడా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు మల్లికార్జున్ మాట్లాడుతూ హిందూ జాగృతి కొరకు ఏర్పాటుచేసిన హిందూ వ్యతియాత్ర బండి సంజయ్ సారథ్యంలో 16 ఏళ్లు గడుస్తున్న సందర్భంగా వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఉద్ద ఎత్తున బయలుదేరడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సంటి మహేష్ కోల కృష్ణ స్వామి మహంకాళి శ్రీను చిక్కుడు మల్లేశం బోనాల శివ అన్నం నరసయ్య ఖడ్గం శ్రీనివాస్ కోట్లొల్ల సాయి నేరెళ్ల సాయి కిరణ్ శ్రీనివాస్ చిట్యాల రాజు నాయకలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారుద

# గన్నేరువరం మండల కేంద్రానికి బస్సుల సంఖ్య పెంచాలి

- వరంగల్ హుస్నాబాద్ నుడి మానస దేవి ఆలయానికి బస్సులు వేయాలి
- మానకొండూర్ నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షుడు గూడూరు సురేష్



మేకార్తి దినపత్రిక (మే 12) గన్నేరువరం మండల ప్రతినిధి

గన్నేరువరం మండలంలోని ఖాసీం పేట గ్రామం లోని శ్రీ స్వయంభు మానస దేవి ఆలయానికి వరంగల్ హుజురాబాద్,హుస్నాబాద్ నుండి గుండ్లపల్లి జంగాపెల్లి గన్నేరువరం కాసింపేట్ మీదిగా ఆర్టీసీ బస్సులు వెయ్యాలని మానకొండూర్ నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షుడు గూడూరు సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవుల్లో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవార్లును దర్శించుకుని వెళ్లే భక్తుల కోసం వరంగల్ హుజురాబాద్ హుస్నాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ గారికి త్వరలో వినతిపత్రం అందజేస్తానని గూడూరు సురేష్ తెలిపారు. బిఆర్ఎస్ యువనేత గూడూరి సురేష్

# బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.

- పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా.
- వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

వేములవాడ, మే 12, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.మంగళవారం రోజున వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించి ,కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా,పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి,చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లపై,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘాను కఠినతరం చేసి,వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ సమగ్ర భద్రతను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్ పరిధిలో తరచూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,వాహనదారులుకు హెల్మెట్,సిట్‌బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలు, మైనర్ డ్రైవింగ్ లపై



అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రజలకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను, వ్యాపారస్తులను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు,సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ వెంకట్రాజం,సిబ్బంది ఉన్నారు.

# రైతులకు ఎక్కడ ఇబ్బంది రానీయొద్దు

- రైతులకు అండగా మేము ఉంటాము: మార్కెట్ కమిటీ ఛైర్మన్

మేకార్తి దినపత్రిక మే 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ పత్తి యార్డు లో నిర్వహిస్తున ఐకెపి సెంటర్ మరియు మెప్మా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వడ్ల ధాన్యం పెరుగుకు పోగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ చొరవ తీసుకొని కలెక్టరేట్ లో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ని కలిసి విషయం వివరించడం జరిగింది అని అన్నారు.అదేవిధంగా అధికారులు మరియు కొందరు రైతుల తో కలిసి లారీ అసోసియేషన్ లో ఉదయం నుండి లారీ ల కోసం ఝా తో



మాట్లాడి లారీలను సెంటర్ కి పంపి మరి దగ్గర ఉండి ధాన్యం రైస్ మిల్లు కి తరలించడం జరిగింది . కొందరు రైతులను ఒప్పించి ట్రాక్టర్లు తో వడ్ల ను రైస్ మిల్లకు తరలించడం జరిగింది అని అన్నారు.వావీజ ఛైర్మన్ మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డు కి వచ్చే ప్రతి రైతుకి మేలు జరిగే ఉద్దేశంతో ప్రతి రోజూ సెంటర్ నిర్వాహకులతో మరియు అధికారుల తో నిత్యం వాకప్ చేస్తూ రైతులకు అండగా ఉంటూ మేలు చేయాలని ఉద్దేశంతో పని చేస్తూ వావీజ కి వచ్చిన రైతులకు మనోధైర్యం కల్పిస్తున్నామని అన్నారు.రైతులు కూడా తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని ప్రభుత్వం కొనుగోలు కేంద్రం కి తీసుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఝా శ్రీనివాస్ గౌడ్, మెప్మా రాణ హర్ష వర్ధన్ వావీ శంకరయ్య,లారీ అసోసియేషన్ నాయకులు జనార్ధన్, శ్రీశైలం,నరేందర్, జంగీర్, బాబా,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోటె శ్రీనివాస్, ఝా రాఅ మహేష్, వెంకటేష్,రైతులు సిద్దిమల్లు ,శ్రీనివాస్,రాజు,రమేష్,ప్రసాద్ ,కొమురయ్య, మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల ముందు అందరూ సమానులే ఎసిపి నరసింహులు .

- జంగంరెడ్డిపల్లి గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్.

మేకార్తి దినపత్రిక మే 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ

జగదేవపూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో కులం పేరుతో దూషించి, చెప్పులతో దాడి చేసిన ఘటనకు సంబంధించి నమోదైన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు.ఈ కేసును గజ్వేల్ ఏసీపీ కె. నర్సింహులు పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టి, నిందితులైన బోయిని పోచయ్య, బోయిని భాస్కర్ మరియు రుద్రారం గణేష్‌లను రిమాండ్ కు తరలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయస్థానం వారిని జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపింది అని తెలిపారు.కులం లేదా మతం పేరుతో దూషించడం, దాడులకు పాల్పడడం వంటి చర్యలను పోలీసులు ఏమాత్రం సహించరని, నేరస్థులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి వారికి ఎవరు కూడా సహకరించకూడదు అన్నారు. సమాజంలో ఉన్నతమైన వ్యక్తులుగా ఉండాలి తప్ప మతాలు కులాల పేరుతో గొడవలకు దిగడం సరైంది కాదని అన్నారు. ప్రజలందరూ కుల, మత



భేదాలను విడనాడి సోదరభావంతో మెలగాలని, ఎటువంటి వివాదాలైనా చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని, నేరాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# బండి భగీరథను రిమాండ్ కు పంపాలి


- బండి సంజయ్ కొడుకు బండి భగీరత్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి జువ్వాజి విమల అన్నారు.

మేకార్తి దినపత్రిక, మే 12 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఐద్వా కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బండి సంజయ్ కొడుకు బండి భగీరథ్ హైదరాబాదులో మైనర్ బాలికపై అత్యాచారం చేశాడన్నారు. బాధితులు భగీరథ పై కేసు పెడితే ఫోక్సో కేసు నమోదు చేశారు కానీ





రిమాండ్ కి పంపకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. రాజకీయ నాయకుల అండదండలతోటి కేసును తప్పుదోవ పట్టించడానికి నిందితుల మీదనే తిరిగి మళ్లీ కేసు పెట్టి తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలా తప్పుడు కేసు పెట్టడం సరైన వైఖరి కాదన్నారు. కేంద్ర సహాయ మంత్రి అండదండలు ఉన్నాయని ఆడవాళ్ళతోనే చెలగాటమాడడం బిజెపి ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. వెంటనే బండి భగీరథ ను రిమాండ్ కు పంపకుండా జాప్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఆడవాళ్ళ పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా బండి భగీరత్ ను వెంటనే రిమాండ్ కు పంపాలన్నారు. అతన్ని శిక్షించాలనీ లేకపోతే ఐద్వా మహిళా సంఘం గా డి.ఎస్.పి ఆఫీసు ముందు ధర్నాకు పూనుకుంటామన్నారు. మహిళా చట్టాలు అమలు చేస్తున్న తరుణంలో మహిళలపై అఘాయిత్యాలు, హింసలు జరుగుతున్న వాటిని పెంచి పోషిస్తున్న నిందితులను శిక్షించకుండా జాప్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం, మహిళ ల కు సరైన గుణపాఠం చెబుతామన్నారు.



# ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు.. విజయ్ బర్త్‌డే పోస్టర్

వరుస సినిమాలతో, విభిన్నమైన కథలతో ప్రేక్షకుల ముందుకువస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ ప్రస్తుతం రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఆయన నటిస్తోన్న చిత్రం 'రౌడీ జనార్దన్' . నేడు విజయ్ పుట్టినరోజు సందర్భంగా టీమ్ ప్రత్యేక పోస్టర్ పంచుకుంది. ఇప్పటివరకూ విజయ్ సీరియస్ లుక్‌లో ఉన్న ఫొటోలు పంచుకున్న చిత్రబృందం తాజాగా ఓ లవ్లీ పోస్టర్‌ను షేర్ చేసింది. 'ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు' అంటూ విజయ్‌కు విషెస్ తెలిపింది. ఇందులో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ కనిపించనున్నారు.దిల్‌రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఆయన ఇందులో విజయ్ పాత్ర గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. "విజయ్ దేవరకొండ ఇప్పటివరకు విభిన్నమైన సినిమాలు చేస్తూ వచ్చాడు. కానీ, ఇలాంటి పూర్తిస్థాయి మాస్ పాత్ర ఇంతవరకు చేయలేదు. తొలిసారి ఈ సినిమాలో తనతో తూర్పుగోదావరి యాసలో మాట్లాడిస్తున్నాం. ఈ కథ విన్నప్పుడే నాకు చాలా వినూత్నంగా అనిపించింది. 80వ దశకం నేపథ్యంలోని ప్రపంచాన్ని మా సాంకేతిక నిపుణులంతా అద్భుతంగా పునఃసృష్టించారు" అని తెలిపారు.



# మెట్రో నగరంలో.... రొమాంటిక్ కామెడీతో

యువతను ఆకట్టుకునే కథలతో అలరిస్తోంది 'ప్రేమలు' భామ మమితా బైజు. ప్రస్తుతం 'విశ్వనాథ్ అండ్ సన్స్', 'ఇరందు వానం' లాంటి చిత్రాలతో బిజీగా గడుపుతోన్న ఈ తార.. ఇప్పుడు మరో సినిమాని పట్టాలెక్కించింది. మలయాళ నటుడు సంగీత్ ప్రతాప్, మమిత ఓ చిత్రంలో నటిస్తున్నట్లు ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. దినోయ్ పౌలోస్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభించినట్లు సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించింది మమిత. ఇంకా పేరు ఖరారు కానీ ఈ చిత్రాన్ని ఆషిక్ ఉస్మాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. మెట్రో నగర నేపథ్యంలో.. రొమాంటిక్ కామెడీ జానర్‌లో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు, త్వరలో పూర్తి వివరాల్ని వెల్లడించనున్నారని చిత్ర వర్గాలు తెలిపాయి. సురేశ్ కృష్ణ కీలక పాత్ర పోషిస్తున్నారు.

## శరణ్యా ప్రదీప్..నేను

బాధలోనైనా నవ్వుతుంది. గాయపడినా మౌనంగా ఉంటుంది. కానీ ఆమె మౌనానికీ ఓ కథ ఉందంటూ రాబోతుంది 'నేను' చిత్రం. 'కథాసుధ' పేరిట వైవిధ్యమైన కథలతో ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ అలరిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రూపొందిందే 'నేను'. సీనియర్ నటి జయసుధ కుమారుడు, నటుడు నిహార్ కపూర్ దర్శకత్వం వహించారు. శరణ్యా ప్రదీప్ ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రం మాతృ దినోత్సవం సందర్భంగా ఆదివారం రాబోతుంది. ఈ సందర్భంగా జయసుధ 'స్త్రీ అంటే ఓర్పు.. ప్రతి క్షణం బాధ్యతల గురించి ఆలోచిస్తుంటుంది' అంటూ ఓ వీడియోను విడుదల చేశారు. జేఎస్‌కే ప్రొడక్షన్స్ హౌస్ సంస్థ నిర్మించింది.

## రావు బహద్దూర్ మూవీ విడుదల వాయిదా

వెర్సటైల్ నటుడు సత్యదేవ్, విలక్షణ దర్శకుడు వెంకటేష్ మహా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్' విడుదల తేదీ మరోసారి మారింది. ఈ చిత్రాన్ని తొలుత జూన్ 5న విడుదల చేయాలని చిత్ర బృందం భావించినప్పటికీ, జూన్ 4న రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' విడుదల కానున్న నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద క్లాష్‌ను తప్పించడానికి మేకర్స్ వెనక్కి తగ్గారు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు తన సొంత బ్యానర్ 'జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే మరియు ఎడిటింగ్ బాధ్యతలను కూడా స్వయంగా నిర్వహిస్తున్నారు. సత్యదేవ్ సరసన దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాల పరాశర్, ఆనంద్ భారతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఒక పురాతన రాజవంశం, వారసత్వం




మరియు రహస్యాల చుట్టూ తిరిగే గ్రిప్పింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సత్యదేవ్ పవర్ ఫుల్ ఎల్డర్లీ లుక్‌లో కనిపించబోతున్నారు. 'అనుమానం పెనుభూతం' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే విడుదలైన పోస్టర్లు మరియు 'ఓ సుందరి' సాంగ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచాయి.

## శరవేగంగా ఇరుముడి చిత్ర నిర్మాణం




మాస్ మహారాజ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఇరుముడి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మొదటి అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా డివోషనల్ టచ్‌తో పాటు ఎమోషనల్ డ్రామాను కలగలిపిన కథాంశంతో ఈ సినిమా రాబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ గత చిత్రాలకు భిన్నంగా ఓ పవర్‌ఫుల్ మరియు భావోద్వేగభరిత పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన భావోద్వేగాలు కూడా సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, తాజాగా లభించిన సమాచారం ప్రకారం చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుందని తెలుస్తోంది. ఇంకా సుమారు నెల రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో మేకర్స్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో పనులు పూర్తి చేసే దిశగా ముందుకెళ్తున్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని జీవి ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. ఇప్పటికే పలువురు భిన్నమైన ప్రాజెక్టులతో తన మార్క్ చూపించిన జీవి ప్రకాష్.. 'ఇరుముడి' కోసం కూడా ప్రత్యేకమైన మ్యూజిక్ వర్క్ చేస్తున్నారని సమాచారం. ముఖ్యంగా ఈ సినిమా కాన్సెప్ట్ పట్ల ఆయనే ఎంతో ఎ÷-జగైటెడ్‌గా ఉన్నారని టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది.భారీ నిర్మాణ విలువలతో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇటీవల వరుస విజయాలతో టాప్ ప్రొడక్షన్ హౌస్‌గా నిలిచిన మైత్రి సంస్థ.. 'ఇరుముడి'ని కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశాలు ఉన్నాయని అభిమానులు భావిస్తున్నారు. యాక్షన్, భక్తి, ఎమోషన్‌ల మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం విడుదలకు ముందే మంచి బజ్ సంపాదించుకోవడం విశేషం. అన్ని పనులు పూర్తి చేసిన తర్వాత ఈ సినిమాను అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

## మనసు మాట వింటాను: శోభిత ఆసక్తికర కామెంట్స్

తానెప్పుడు తన మనసు చెప్పిందే వింటానని నటి శోభితా ధూళిపాళ్ల అన్నారు. తాజాగా ఒక ఇన్‌స్టా పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన శోభిత పరిస్థితులు ఎలా ఉన్నా ఎప్పుడూ అంతరాత్మ మాట వినాలని సూచించారు."పరిస్థితులు ఎలా ఉన్నా సరే.. మన మనసు చెప్పే వాటికే ప్రాధాన్యతనివ్వాలి. నేను అలా విన్నప్పుడే నా జీవితంలో ఎన్నో అర్థవంతమైన క్షణాలను ఆస్వాదించాను. కొన్ని సార్లు కష్టంగా అనిపించినా ఎప్పుడూ అంతరాత్మ మాటలనే నమ్ముతాను. మనసు మాట వినకుండా చేసిన పని ఏదీ కలిసి రాలేదు. ఆ విషయం నాకు తెలుసు. ఎప్పుడూ మనల్ని మనం గౌరవించుకుంటూ ముందుకు సాగాలి. జీవితం నదిపై సాగే ఒక చిన్న ప్రయాణం లాంటిది. ప్రతిదాన్ని ఆస్వాదించాలి" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ రిప్లై వైరల్ అవుతోంది.ఇక ఈ ఏడాది ప్రారంభంలో 'చీకటిలో' వెబ్ సిరీస్‌తో పలకరించిన శోభిత ధూళిపాళ్ల.. ప్రస్తుతం పా రంజిత్ దర్శకత్వంలో 'వెట్టువం' అనే తమిళ సినిమాలో నటిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది సిద్ధమవుతోంది. పెళ్లి తర్వాత ఆమె నటిస్తున్న మొదటి తమిళ చిత్రం ఇదే కావడం విశేషం.



## విజయ్ బర్త్‌డే..రణబాలి నుంచి గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు 'రణబాలి' చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. విజయ్‌కి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. తాజాగా ఈ సినిమా నుంచి కొత్త గ్లింప్స్‌ను పంచుకుంది చిత్రయూనిట్. టాక్సీవాలా వంటి ఘనవిజయం తర్వాత విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ భారీ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. 19వ శతాబ్దపు రాయలసీమ నేపథ్యంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ సరసన రష్మిక మందన్న 'జయమ్మ' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా, వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ చిత్రం కావడంతో ఫ్యాన్స్‌లో క్రేజ్ రెట్టింపు అయింది. ఈ చిత్రంలో మరో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే, 'ది మమ్మీ' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ, సర్ థియోడర్ హెక్టర్ అనే బ్రిటిష్ అధికారిగా విలన్ పాత్రలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ మరియు టి-సిరీస్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు అజయ్-అతుల్ సంగీతాన్ని అందిస్తుండగా, నీరవ్ షా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com